

## మాకు ధరణే ఉండాలి..

ముథోల్, నవంబర్ 22 : ధరణి పోర్టల్‌ను ప్రభుత్వం తీసుకొచ్చింది. భూములను దళారుల ప్రమేయం లేకుండా రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ఈ ప్రక్రియ నిమిషాల్లో పూర్తవుతున్నది. వెంటనే భూమి పాస్ బుక్‌లోకి వస్తుంది. గతంలో రిజిస్ట్రేషన్ కార్యాలయం చుట్టూ తిరిగి నానా ఇబ్బందులు పడేవాళ్లం ప్రస్తుతం ఆ బాధలు లేవు. ధరణి రాకతో రైతుల పనులు త్వరగా పూర్తవుతున్నాయి. దళారుల బెడద తగ్గింది. ధరణి బాగుంది. కాంగ్రెసోళ్లు చెప్పిన మాటలు విని మేం మోసపోం, మాకు ధరణి కావాలి.

**- షౌకత్ అలీ(ముథోల్)**

## ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



# నువ్వద్దు.. నీ కరెంటద్దు

### కాంగ్రెస్‌ను నమ్మితే నిండా మునుగుడే

- యాభై ఏండ్లలో చేసిందేమీ లేదు
- ఇప్పుడొచ్చి మళ్లీ మాయమాటలు చెబుతున్రు
- 10 హెచ్‌పీ మోటర్లతో ఏం ఫాయిదా..
- ధరణి ఎత్తేస్తే దోపిడే..
- మళ్లీ ఎనకటి 'కాలం' వస్తది
- నమ్మేదేలేదంటున్న రైతులోకం

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : 'కాంగ్రెస్ మొదటి నుంచి రైతు వ్యతిరేకిగా ఉన్నది. యాభై ఏండ్లకుపైగా పాలించినా రైతులకు చేసిందేమీలేదు. కరెంట్ సక్కగా ఇయ్యలె. నీళ్లు సక్కగా ఇయ్యలె. పంటలు ఎండిపోతున్నా పట్టించుకోలె. ఆఖరుకు అప్పుల బాధతో సచ్చిపోయినా ఆదుకోలె. మళ్లీ ఆ పార్టీ నాయకులు ఇప్పుడొచ్చి మాయమాటలు చెబుతున్రు. బీఆర్‌ఎస్ సర్కారు 24గంటల కరెంట్ ఇస్తాంటే.. మేమేదో చేస్తామంటూ నమ్మించే ప్రయత్నం చేస్తున్రు. మమ్మల్ని ఆగం చేయాలని చూస్తున్రు. మళ్లీ మేం మోసపోం. మా బతుకుల్లో మట్టి పోసుకోం' అని జిల్లా రైతులు స్పష్టం చేస్తున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణిలో ఉన్న రికార్డులో మార్పులు, చేర్పులు చేసే అధికారాన్ని కిందిస్థాయి అధికారులకు లేకుండా చేసింది. ఏదైనా సమస్య ఉంటే రైతు దర ఖాస్తు పెట్టుకున్న తర్వాత.. కలెక్టర్ మాత్రమే పరిశీలించి మార్పు చేసే అవకాశం కల్పించింది. ఏకంగా వీఆర్వో వ్యవస్థను రద్దు చేసింది. ఇటీవల కాంగ్రెస్ నాయకులు ధరణిని రద్దు చేసి పాత పద్ధతినే తెస్తామని చెబుతుండడంతో రైతుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.

## కాంగ్రెసోళ్లను నమ్మవద్దు..



లక్ష్మణచాంద, నవంబర్ 22 : కాంగ్రెసోళ్ల మాటలు నమ్మవద్దు వారికి ఓటేస్తే ధరణి రద్దు చేస్తామంటున్నారు. ఇట్లా అయితే తిప్పలు పడాల్సి వస్తుంది. ధరణితో భూమి సమస్యలు లేకుండా పోయాయి. కాంగ్రెస్ వచ్చేది లేదు.. సచ్చేది లేదు. ప్రజలు సైతం కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మడం లేదు. వీరు అధికారంలోకి రాకముందు మస్తు చేప్తరు. అధికారంలోకి రాగానే వాటిని అమలు చేయరు. సీఎం కేసీఆరే తెలంగాణకు శ్రీరామరక్ష. రైతులమంతా కారుకు ఓటేసి ధరణిని కాపాడుకుంటాం. దళారీలను రావివ్వద్దు.

**- మేకల రాజేందర్, కనకాపూర్**

## మళ్లీ సీఎం కేసీఆరే రావాలే..



రైతుల తిప్పలు పోగొట్టడానికి సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ తెచ్చిండు. కేసీఆర్ సార్ చెప్పినట్లే రైతుల బాధలు తీర్చిండు. ధరణి వచ్చినంకా వ్యవసాయ భూముల వివరాలు మొత్తం ఆన్‌లైన్‌లోకి వచ్చినయ్. నాలుగు ఓటు రానోళ్లు సైతం మాట్లాడ వట్టే. దీన్ని ప్రజలు నమ్మరు. కాంగ్రెసొల్లు ధరణి వద్దంటున్నారు. రైతుల భూముల వివరాలు ఆగం చేస్తామని చూస్తుంద్రు. బీఆర్‌ఎస్ సర్కారే మళ్లీ అధికారంలోకి వస్తుంది. ప్రజలకు తెలుసు.. రాయి ఎందో రత్నం ఎందో వారికి పూర్తిగా అవగాహన ఉంది.

**- బూసి ముత్యం, రాచాపూర్(లక్ష్మణచాంద)**

## సోయి లేకుండా మాట్లాడుతున్నారు..



కుభీర్, నవంబర్ 22 : కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంటు ఇస్తే సరిపోతుందని అనడం చాలా దారుణం. 24 గంటల కరెంటుతో యాసంగిలో ప్రతి రైతు పంటలు వేస్తున్నాడు. ఆయన రైతు బిడ్డ అయితే ఇలా మాట్లాడడు. వాళ్లకు ఓట్లు వచ్చేది తక్కువ. మాట్లాడేది ఎక్కువ. ప్రజలు నమ్మ డం లేదు. రైతులకు నిరంతర విద్యుత్‌తో పుష్కలంగా పంటలు పడుతున్నాయి. 24 గంటల కరెంటు వల్లే పంటలను సాగు చేస్తున్నాం. లేకుంటే యాసంగిలో సాగు చేయడం కష్టం. ఇలాంటిది మూడు గంటలే కరెంటు సరిపోతుందని పిచ్చి పిచ్చిగా మాట్లాడడం సబబు కాదు. కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి దారుణంగా ఉండే. ఎందరో రైతులు రాత్రిళ్లు జాగారాం చేసేది. మంచి పంటలు వేస్తూ పోటీ పడి దిగుబడులు సాధిస్తున్నాం. ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులకు కర్రు కాల్చి వాత పెడుతున్నారు.

**- బందెల సత్యనారాయణ, రైతు, పార్డి(కే)**

## కాంగ్రెస్‌కు రైతుల పవర్ చూపిస్తాం..



ఖానాపూర్ రూరల్, నవంబర్ 22 : నాకు మూడెకరాల భూమి ఉంది. ప్రతి ఏటా రెండు పంటలు తీస్తాను. ధరణితో ఇప్పుడు పండించిన పంటను అమ్మితే పది రోజుల్లో పైసాలు తీసుకుంటున్నాం. ఇంతకు ముందు కాంగ్రెస్ చెత్త పాలన లో పంట పండించుండే భయం ఉంటుండే. భయంతో పండిన పంటకు గ్యారంటీ లేకపోతుండే. రైతులు బిక్కు బిక్కు మంటుండే. కష్టపడి పండించిన పంటకు నెలలు గడిచిన పైసాలే రాకపోతుండే. అప్పుల వాళ్లు ఇంటికి వస్తుండే. అప్పటి పరిస్థితులు ఘోరంగా ఉండేవి. ఇప్పుడు ఎలా ఉంది తెలంగాణ. చాలా గమ్మతు అనిపిస్తుంది. రైతుకు కష్టమే లేకుండాపోయింది. పంట అమ్మితే పైసాలు జల్ది అందుతున్నాయి. ధరణి బాగుందని లోకమంతా అంటుంటే కాంగ్రెసోళ్లకి పిచ్చి లేసింది. ధరణి తిసేద్దామంటున్నారు. వాళ్లకు ఓట్లు వేయం. బీఆర్‌ఎస్‌కే ఓటు వేస్తాం. రైతుల పవర్‌ను కాంగ్రెస్‌కు చూపిస్తాం.

**- దిలావర్‌పూర్(ఖానాపూర్) రైతు ఎడ్ల మల్లేశ్**

## కాంగ్రెస్ విశ్వాసం కోల్పోయింది..



ఖానాపూర్ రూరల్, నవంబర్ 22 : కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయింది. మళ్లీ ప్రజలను మోసగించేందుకు నానా యాగి చేస్తున్నది. ప్రజలు నమ్మడం లేదు. రైతులు జాగ్రత్తగా ఉండాలి. కాంగ్రెస్ వచ్చేది లేదు.. సచ్చేది లేదు. నాలుగు ఓట్లు రానోళ్లు సైతం లేచి లేచి మాట్లాడుతున్నారు. మూడు గంటల కరెంటు సరిపోతుందని అన్న కాంగ్రెస్‌కు ఓటు ఎలా వేస్తాం. రేవంత్ రెడ్డి హామీలు ఇస్తూ రైతులను మభ్యపెడుతున్నాడు. వారికి రైతులే తగిన బుద్ధి చెబుతారు. మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వమే కావాలి.

**- లవంగాల శివ, రైతు(గోసంపల్లె)**

## కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో విసిరేస్తాం...



కుభీర్, నవంబర్ 22 : తెలంగాణలోని కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఏఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ధరణిని తీసుకొచ్చింది. దీంతో భూముల అమ్మకం, కొనుగోలు జరిపితే తహసీల్ కార్యాలయాల్లోనే రిజిస్ట్రేషన్ అయిపోతుంది. అది కూడా గంట వ్యవధిలోనే.. దీంతో పాటు మన భూమికి సంబంధించిన వివరాలు చిటికెలో తెలుసుకునే వెసులుబాటు కల్పించింది ప్రభుత్వం. దాన్ని తీసేసి బంగాళాఖాతంలో కలిపేస్తామని కాంగ్రెస్ నాయకులు పేర్కొనడం విడ్డూరం. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో విసిరేసాతరు. వారికి అధికారం దక్కడం కలలో కూడా సాధ్యం కాదు. ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆరే ఉండాలి.

**- ఔదాపోల్ల పోశెట్టి, రైతు(గోడ్సర)**

## మళ్లీ బీఆర్‌ఎస్సే రావాలే.



ముథోల్, నవంబర్, 22: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మూడు గంటల కరెంటు చాలు అని చెప్పడం విడ్డూరంగా ఉంది. మూడు గంటల కరెంటు ఇస్తే ఒక్క మడి కూడా తడవదు. దీంతో రైతుల గోసకే వస్తది. తెలంగాణ ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇస్తుండడంతో మోటర్ల ద్వారా పంటలు బాగా పండుతున్నాయి. కాంగ్రెసోళ్ల మాటలతో మల్లా పాత రోజులే వస్తాయని రైతులందరూ భయపడుతున్నారు. మళ్లీ బీఆర్‌ఎస్సే రావాలి. అప్పట్లో రాత్రి పూట కరెంటుతో పొలాలకు వెళ్లాల్సి వచ్చేది. ఆ కష్టాలు అనుభవించాం. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో కరెంటు కష్టాలు లేకుండా బతుకుతున్నాం. కరెంటు కష్టాలు పార్టీ మా కవసరం లేదు. మళ్లీ సీఎం కేసీఆరే అవుతారు.

**- విఠల్, బోరిగాం(రైతు)**

## 10 హెచ్‌పీతో మోటర్లు కాలడం ఖాయం



భైంసా, నవంబర్, 22: కాంగ్రెస్ నాయకులు అన్నట్లు 10 హెచ్‌పీ బోరు మోటారు బిగిస్తే ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం ఖాయం. అంతేగాక భూగర్భ జలం నిండుకోవడంతో పాటు మోటర్లపై లోడు పడి ట్రాన్స్‌ఫార్మర్లపై పడి కాలిపోతాయి. ఇవన్నీ తెలిసిన రైతులెవరూ ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న విద్యుత్ విధానానికే మొగ్గు చూపుతారు. కాని కాంగ్రెస్ నాయకుల మాటలకు, చేతలకు పొంతన లేకుండా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో రైతు ముఖ్యమంత్రిగా ఉండడం వల్లే అత్యంత ప్రాధాన్యం పెరిగింది. మళ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్సే రావాలే.. కాంగ్రెస్ నేతలకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి.

**- సాయినాథ్(బోర్ మెకానిక్)**

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

